# మాయమాటలు నమ్మితే మోసపోతాం



బాలానగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

- కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే
- పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి
- 18న సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలిరావాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- సీఎం కేసీఆర్ బహిరంగ సభాస్థలి పరిశీలన

బాలానగర్, అక్టోబర్ 13 : 60ఏండ్ల పాటు పాలించి తెలంగాణకు అన్యాయం చేసిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు నేడు అది చేస్తాం ఇది చేస్తాం అంటూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే నమ్మేవారెవరూ లేరని, రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తాలో శుక్రవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అభివృద్ధిని విస్మరించిన వారికి ఓటేద్దామా..? నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న వారికి ఓటేద్దామా..? అనే విషయాన్ని ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ వారెంటీ లేని గ్యారెంటీలు ఇస్తున్నదంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీలది అధికార యావ అయితే, బీఆర్ఎస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పానలో విఫలమైందని విమర్శించారు. బీజేపీ నాయకులు కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయపబ్బం గడుపుకొనేందుకు ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. ఈనెల 18న జడ్చర్ల లో నిర్వహించనున్న బహిరంగ సభకు సీఎం కేసీఆర్ వస్తున్నారని, ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు పెద్దాయపల్లి చౌరస్తాలో సేవాలాల్ మహాపడిపూజకు హాజరై పూజలు నిర్వహించారు. సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు తెప్పమణి ముదిరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని వనమోనిగూడకు చెందిన 10 మంది నాయకులు, సురారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఇద్దరు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మండలంలోని పెద్దబావి తండాలో సర్పంచ్ తిరుపతినాయక్, ఎంపీటీసీ వెంక్రటాం నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా యువకులు బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యేను సన్మానించారు. యువకులతో కలిసి ఎమ్మెల్యే డ్యాన్స్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో టీజీసీసీ చైర్మన్ వాల్యానాయక్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, వైస్ ఎంపీపీ వెంకటాచారి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్, బీసీసెల్ మండలాధ్యక్షుడు బాలయ్య, రైతు సమితి మండలాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డి, ఎంపీటీసీలు అభిమాన్యు రెడ్డి, లింగూనాయక్, దేశముక్ ప్రతాప్‌రెడ్డి, యాదిరెడ్డి, జగన్‌నాయక్, సోమ్లానాయక్, నాయకులు ఉన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన నాయిూబ్రహ్మణులు..**

రాజాపూర్, అక్టోబర్ 13 : సీఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జేకే ప్యాలెస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈనెల 18న జడ్చర్ల పట్టణంలో సీఎం కేసీఆర్ సభను విజయవతం చేయాలని కోరారు. అనంతరం మండలంలోని నాయిూబ్రహ్మణ సంఘం అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో 70మంది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ వాల్యానాయక్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మోహన్‌నాయక్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బచ్చిరెడ్డి, బీఆర్ఎస్ యూత్‌వింగ్ మండల అధ్యక్షుడు వెంకటేశ్, గిరిజన సంఘం నాయకుడు లక్ష్మణ్‌నాయక్, జగన్‌నాయక్, మహిపాల్‌రెడ్డి, రమేశ్‌నాయక్, వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.

**సీఎం బహిరంగ సభాస్థలం పరిశీలన..**

జడ్చర్ల, అక్టోబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జడ్చర్లలో ఈనెల 18న సీఎం కేసీఆర్ నిర్వహించే భారీ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరిశీలించారు. హెలీప్యాడ్, పార్కింగ్ పనులను పరిశీలించి సూచనలు చేశారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, రమేశ్, సతీష్, మహేశ్, మాజీ మార్కెట్ చైర్మన్ మురళి, ముడా డైరక్టర్ శ్రీకాంత్, నాయకులు పర్వత్‌రెడ్డి, దామోదర్, మురళి తదితరులు ఉన్నారు.

## సీఎం సభా స్థలాన్ని పరిశీలించిన అధికారులు



బహిరంగసభ స్థలాన్ని పరిశీలిస్తున్న ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీ సత్యన్న

జడ్చర్ల, అక్టోబర్ 13 : జడ్చర్లలో ఈనెల 18న నిర్వహించనున్న సీఎం బహిరంగ స్థలాన్ని, హెలీప్యాడ్ స్థలాన్ని శుక్రవారం ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ సత్యన్న, ఏఎస్పీ రాములు పరిశీలించారు. సభకు వచ్చే జనాలు ఎక్కడి నుంచి రావాలనే అంశాలపై సిబ్బందితో మాట్లాడారు. సెక్యూరిటీపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అనంతరం బహిరంగ సభ, హెలీప్యాడ్ తదితరాలను సీఎం సెక్యూరిటీ విభాగం ఏఎస్పీ మహేశ్‌కుమార్, డీఎస్పీ శ్రీనివాసులు పరిశీలించారు. కార్యక్రమంలో జడ్చర్ల సీఐ రమేశ్ బాబు, ఇంటలీజెన్స్ సీఐ నరేందర్, ఎస్సై అభిషేక్, సురేశ్ ఉన్నారు.

## ఎస్పీలుగా శ్రీహర్షవర్ధన్, యోగేష్‌గౌతమ్

మహబూబ్‌నగర్, అక్టోబర్ 13 : మహబూబ్‌నగర్ జిల్లా నూతన ఎస్పీగా శ్రీహర్షవర్ధన్ శుక్రవారం ఎస్పీ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో బాధ్యతలను స్వీకరించారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీహర్షవర్ధన్ 2018 సంవత్సరంలో ఐపీఎస్‌గా నియమితులయ్యారు. మంచిర్యాల ఏఎస్పీగా, సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ-1గా విధులు నిర్వహించారు. అలాగే నారాయణపేట ఎస్పీగా యోగేష్‌గౌతమ్‌ను వచ్చారు. ఈయన 2018లో ఐపీఎస్‌గా నియమితులయ్యారు.

## తెలంగాణలోనే సంక్షేమ పాలన

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

అమరచింత, అక్టోబర్ 13 : ప్రజల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కృష్ణంపల్లికి చెందిన బీజేపీ నాయకులు సందాయిలు, రాములు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, సుధాకర్, వెంకటన్న, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అధిక మెజార్టీతో గెలిపించాలి**

మక్తల్ టౌన్, అక్టోబర్ 13 : మక్తల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, నియోజవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయులుగౌడ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మక్తల్, మాగనూర్, ఊట్కూర్, నర్వ, కృష్ణ, ఆత్మకూర్, అమరచింత మండలాలకు చెందిన బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులతో సమావేశమై ఎన్నికలపై చర్చించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతిఇంటికీ సంక్షేమ పథకాలు

- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- జమాల్‌పురలో 150మంది బీఆర్ఎస్‌లో చేరిక

కోయిలకొండ, అక్టోబర్ 13 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జమాల్‌పూర్, మోదీపూర్‌లో పర్యటించి మాట్లాడారు. దేశంలో నేడు వ్యవసాయ సాగుకు 24గంటల విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. కర్ణాటకలో 6గంటల విద్యుత్ అందడం లేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**

మండలంలోని జమాల్‌పురలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, నరేందర్‌గౌడ్, జమాల్‌పూర్ శివగౌడ్, పవన్‌కుమార్, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్, మొగులయ్య, బుగ్గయ్య, యాదయ్య, వెంకటయ్యతోపాటు 150 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ..**

మండలంలోని మోదీపూరలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు రామకృష్ణ కుమారుడు అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి శుక్రవారం గ్రామంలోని రామకృష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమాల్లో నారాయణపేట సమన్వయకర్త ఎస్.రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బి.కృష్ణయ్య, నాయకులు భీంరెడ్డి, రవి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

## అభివృద్ధిని చూసే చేరికలు

- అన్నివర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- 150 మంది బీఆర్ఎస్‌లో చేరిక



అన్నాసాగర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, అక్టోబర్ 13 : అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, అభివృద్ధిని చూసే కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అన్నాసాగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామానికి చెందిన 100 మంది, మున్సిపాలిటీ కేంద్రంలోని మాల కులస్తులు 30మంది, అదేవిధంగా తాటిపర్తికి చెందిన మైనార్టీలు 30మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స త్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీపీలు కదిరె శేఖర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇంద్రయ్యసాగర్, మండలాధ్యక్షుడు రాము, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి తదితరులు పాల్గొన్నారు.

## నాగాలాండ్‌లో బతుకమ్మ సంబురాలు



నాగాలాండ్‌లో బతుకమ్మతో చిన్నారి అనన్య

మక్తల్ టౌన్, అక్టోబర్ 13 : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి నిలయమైన బతుకమ్మ పండుగ దేశంలోని పలు రాష్ట్రాల్లో సంబురంగా నిర్వహిస్తున్నారు. నాగాలాండ్‌లో సంబురాలు చేసుకుని తెలంగాణ సాంప్రదాయాన్ని ఎల్లలు దాటేలా చాటి చెప్పారు. మక్తల్ పట్టణానికి చెందిన ఇందిరాసుమన్ భారత సైన్యంలో ఉద్యోగిగా ఉంటూ నాగాలాండ్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. బతుకమ్మ సంబురాలను శుక్రవారం నాగాలాండ్‌లోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. తమ కూతురు అనన్య చిట్టి చేతులతో బతుకమ్మను తీరొక్క పూలతో తయారు చేసి ఆటపాటలతో బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు.

## పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించండి

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూర్ (కొత్తపల్లి), అక్టోబర్ 13 : ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మద్దూర్, కొత్తపల్లిలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎనలేని అభివృద్ధి చేశామని, చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. సోమవారం నుంచి బొంరాస్‌పేట మండలంలోని మదనపల్లి నుంచి ప్రచారం ప్రారంభమవుతుందని తెలిపారు.



కొత్తపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి